వైస్‌చాన్స్‌లర్‌కు ఎమ్మెల్యే సన్మానం

కాప్రా/మల్లాపూర్: రాయలసీమ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌గా మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీ నివాసి ప్రొఫెసర్ బసవరావు నియమితులయ్యారు.దీంతో ఆదివారం వారి ఇంటికివెళ్లిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బసవరావును శాలువాతో సన్మానించారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ జే.ప్రభు దాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, కాలనీసంక్షేమసంఘం ప్రతినిధులు ఉన్నారు.

ఆకట్టుకున్న త్యాగరాజ కృతులు



మినీ శిల్పారామంలో త్యాగరాజ కృతులు ఆలపిస్తున్న కళాకారులు

రామంతపూర్ ,ఫిబ్రవరి 23: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం వాగ్దేవి సంగీత విద్యాలయం గురువులు తాడేపల్లి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవం ఘనంగా నిర్వహించారు. సంగీత కళాకారులు సరితా, పద్మ, హైమావతి, శృతి, జనార్దన్, శ్రీకర్, మౌక్తిక, శ్రీనివాస్, అన్నపూర్ణ, దాక్షాయణి, శృతి, శ్రావ్య, లక్ష్మి, అన్నపూర్ణ, అభిలాష్ ఆలపించిన త్యాగరాజ కృతులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. త్యాగరాజ కీర్తనలు తులసి దళములతో, నగుమోము, , పంచరత్న కృతులు ఎందరో మహానుభావులు, జగదానంద కారక, సాధించెనే, దుడుకుగల , కనకన రుచిరా మొదలైన కృతులను ఆలపించారు.

తాగునీరు వృథా.. పట్టించుకోని అధికారులు

ట్యాంక్‌నుంచి వృథాగాపోతున్న తాగునీరు

పోచారం,ఫిబ్రవరి23: పోచారం మున్సిపాలిటీ లక్ష్మీనర్సింహాకాలనీలో ప్రతిరోజూ తాగునీటి ట్యాంక్ నుంచి నీరు వృథా పోతుంది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.ఈ విషయాన్ని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకొని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నేటి నుంచి కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు

- వచ్చేనెల 1వరకు కొనసాగింపు
- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు
- నేటి ఉదయం ప్రత్యేక పూజతో ప్రారంభం
- క్యూలైన్లు, చలువ పందిళ్లు ఏర్పాటు

కీసరగుట్టలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

కీసర, ఫిబ్రవరి 23: తెలంగాణ ప్రాంతంలో సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 11గంటలకు ఆలయంలో వేఫ్మొశ్వరపూజతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రారంభిస్తారు.దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కీసరగుట్టలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, బారికేడ్లను ఏర్పాటు చేశారు. ధర్మదర్శనంతో పాటు వీఐపీ, వీవీఐపీ క్యూలైన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు.

ఆన్‌లైన్‌లో దర్శనం టిక్కెట్లు

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 25వ తేదీ స్వామి వార్ల కల్యాణం, 26వ తేదీ మహాశివరాత్రి పర్వదినానికి సంబంధించి ఆన్‌లైన్‌లో కీసరగుట్ట వెబ్‌సైట్‌లో టికెట్లు తీసుకొనే వెసులుబాటును కల్పించామని ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినయోగం చేసుకోవాలని కోరారు.

భక్తులకు అన్నదానం

కీసరగుట్ట మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కీసర సహకార సంఘం చైర్మన్, రెడ్డి సంఘం నేతలు రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 24, 25, 26, 27వ తేదీల్లో రెడ్డి సంఘం భవనం వద్ద కీసరగుట్టకు విచ్చేసే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రెడ్డి సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కాప్రా: కీసరగుట్టలో జరిగే జాతరను పురస్కరించుకొని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సోమవారం నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు కుషాయిగూడ డిపో మేనేజర్ బి.మహేష్‌కుమార్ తెలిపారు. ఈ బస్సులు అఫ్జల్‌గంజ్, తార్నాక, లాలాపేట్, మౌలాలి హౌజింగ్‌బోర్డ్, ఈసీఐఎల్, కుషాయిగూడ మీదుగా నడుపుతున్నట్టు తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం ఈసీఐఎల్, కీసర బస్‌స్టాండ్‌ల వద్ద ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్టు డీఎం వివరించారు. 26వ తేదీన శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో జరిగే కల్యాణానికి విచ్చేయు భక్తులకు టీఎస్‌ఆర్టీసీ కుషాయిగూడ డిపో అన్నివిధాలుగా ఏర్పాట్లు చేసిందని, టీఎస్‌ఆర్టీసీ బస్సులన్నీ కూడా కీసరగుట్ట బస్‌స్టాండ్ వరకు అంటే గుడిప్రాంగణానికి అతి దగ్గరకు ప్రయాణికులను చేరవేస్తాయని, దర్శనం అయిన తర్వాత బస్‌స్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికులకు అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాట్లు చేసినట్టు డీఎం తెలిపారు. కీసర గుట్టవెళ్లే భక్తులు, సురక్షితంగా టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని డిపో మేనేజర్ బి.మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ సేవలందించాలి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 23: దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ సేవలందించాలని హెలెన్ కెల్లర్ బధిరుల పాఠశాల చైర్మన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ సూచించారు. ఆదివారం శ్రీకాలనీలోని యువార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు వక్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల చైర్మన్ పటాన్ ఉమ్మర్‌ఖాన్ మాట్లాడుతూ యువార్డ్ చేస్తున్న ముఖ్యమైన సర్వీస్ యాక్టివిటీస్‌లను తెలియజేస్తూ 2002లో ఈ సంస్థను ప్రారంభించామని 65 స్వచ్ఛంద సంస్థలతో ఏర్పాటు చేసిన యువార్డులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో యువార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసి దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాల్లో కేవలం 14 జిల్లాలకు మాత్రమే ప్రత్యేక పాస్టర్ స్వచ్ఛంద సంస్థలు నడుపుతున్నాయని మిగిలిన 19 జిల్లాలకు స్వచ్ఛంద సంస్థలు లేక జిల్లాలో నివసిస్తున్న దివ్యాంగులకు సరైన పాఠశాలలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ విద్యాబజార్, హైకోర్టు న్యాయమూర్తి నిరంజన్ ప్రసాద్, మీర్జా, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మాట్లాడుతున్న హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ పటాన్ ఉమ్మర్‌ఖాన్

కారాటేలో పలువురు విద్యార్థులకు బంగారు పతకాలు

కీసర, ఫిబ్రవరి 23: మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులకు కరాటేలో బంగారు పతకాలు సాధించారు. నగరంలోని సరూర్‌నగర్ జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో విజన్ మార్షల్ ఆర్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్‌షిప్ పోటీల్లో సన్ బుడోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు 16 మంది పాల్గొనగా మండలం నుంచి కటా ఈవెంట్‌లో కుమారి మనస్వి బ్లాక్ బెల్ట్, బేబీ మనోజ్ఞ యెల్లో బెల్ట్, ప్రీతికి్‌కు వైట్‌బెల్ట్, బేబీ లితికలు మొదటి స్థానం సాధించి కరాటే బంగారు పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ బోడ జంగయ్య తెలిపారు.

కరాటే బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

ధ్యానంతో మానసిక ప్రశాంతత

బ్రహ్మకుమారీస్ రాజయోగ ధ్యానకేంద్రంలో మహాశివజెండా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

మహాశివజెండా మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ తదితరులు

కాప్రా, ఫిబ్రవరి 23: ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీలోని బ్రహ్మకుమారీస్ రాజయోగధ్యానకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివజెండా మహోత్సవం కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై పరమశివుని జెండా ఆవిష్కరణ చేశారు.

ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాశివజెండా మహోత్సవం నిర్వహిస్తున్నట్టు బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు తెలిపారు. విశ్వశాంతి కోసం కృషిచేస్తామని కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు, మీర్‌పేట్ మౌలాలి ఇన్‌చార్జి బికే సునీత, ఏఎస్‌రావునగర్ బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జి బికే రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న కల్యాణం



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్ పేట్, ఫిబ్రవరి 22:తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం మల్లికార్జున స్వామి కల్యాణం ఘనంగా జరిగింది. ఈ కల్యాణంలోస్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాజేశ్వర్ రావు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, కౌన్సిలర్ రాజ్ కుమార్ యా దవ్, సురేష్, నర్సింగ్ రావుగౌడ్, వీరారెడ్డి, భారత్ సింగ్ వెంకట్ రెడ్డి, దయసాగర్, కమి టీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

మచ్చ బొల్లారంలో స్థానికులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 23 : ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఆదివారం అరుంధతి దవాఖాన ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం మార్కెట్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, జీఆర్‌బీఎస్, ఈసీజీ టెస్టులు ఉచితంగా చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దవాఖాన వ్యవస్థాపకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి సురేశ్ సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, పరమేశ్, అతిక్, జావిద్, మహేశ్ ,వినయ్, రాజు, రాజేశ్ ,మధుసూదన్ రెడ్డి ,శ్రీను, సందీప్ రెడ్డి, సతీశ్, బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హబ్సిగూడ డివిజన్‌లో

రామంతపూర్,ఫిబ్రవరి 23: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీశ్ పేర్కొన్నారు.ఆదివారం హబ్సిగూడ డివిజన్‌లోని వీధి నెంబర్ 7 వద్ద డాక్టర్ ధీరజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.కార్యక్రమంలో నాయకులు ఎల్లాచారి, శైలేందర్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బోడుప్పల్, ఫిబ్రవరి 23: బోడుప్పల్ ప్రభుత్వ పాఠశాల 2001-2002 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ విద్యార్థులు తమ అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల కలయికతో పాఠశాల ఆవణలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిష్టయ్య, సుందరం, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రతిభారాణి, శైలజ, రత్న, పూర్వ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు)

భార్యభర్తల మధ్య గొడవ.. భార్య ఆత్మహత్య

ఉప్పల్, ఫిబ్రవరి 23: ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధి రామంతపూర్‌లోని కామాక్షిపురంలో ఆకుల మనీషా(24) అనే గృహిణి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన ఆదివారం రామంతపూర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గౌడ కులానికి చెందిన మనీషా, ముదిరాజ్ కులానికి చెందిన సంపత్‌తో సంవత్సరం క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. ఇద్దరు సూర్యాపేట జిల్లాకు చెందిన వారు కాగా, బతుకుదెరువు కోసం రామంతపూర్‌కు వలస వచ్చి ఉంటున్నారు. సంపత్ నిలోఫర్ దవాఖానలో టెక్నీషియన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు.

భార్యాభర్తల మధ్య ఏర్పడ్డ మనస్పర్థల కారణంగా మనీషా ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీ తరలించి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జనావాసాల మధ్య ఓయోరూమ్‌ను తొలగించాలి

రాంపల్లిలో ధర్నా నిర్వహిస్తున్న షిర్డీసాయి కాలనీ వాసులు

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 23: అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన ఓయోరూమ్‌ను తొలగించాలని కోరుతూ ఆదివారం నాగారం మున్సిపాలిటీ లోని రాంపల్లి గ్రామం, షిర్డీ సాయి కాలనీ వాసులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ షిర్డీ సాయి కాలనీలో ఇటీవల ఓయో రూమ్‌ను కొందరు ఏర్పాటు చేయడంతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండటం తో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నివాసాల మధ్య ఓయో రూమ్ ఉండటంతో ఈ రోడ్డు మార్గం గుండానే ప్రధానదారి కి వెళ్లే మహిళలు ,చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని అద్నరు. ఓయో రూమ్‌ను ఇక్కడి నుంచి తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు.మున్సిపల్,పోలీస్ అధికారులకు ఓయో రూమ్‌పై ఫిర్యా దు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో షిర్డీసాయి కాలనీ ప్రెసిడెంట్ నరేశ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

అన్నమయ్య నృసింహ సంకీర్తనార్చన

యాదగిరిగుట్ట ఆలయంలో సంకీర్తనలు ఆలపిస్తున్న పద్మశ్రీ శోభరాజు

మాదాపూర్, ఫిబ్రవరి 23: పద్మశ్రీ డా. శోభరాజు అన్నమయ్య నృసింహ సంకీర్త నలు ఆలపించారు. ఆదివారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి బంగారు వి మానం గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్ష న మహోత్సవాన్ని పురస్కరించుకొని పద్మశ్రీ డా.శోభరాజు శిష్య బృందంతో కలిసి అన్నమయ్య విరచిత నృసింహ సంకీర్తనలు నమామ్యహం మానవసింహం, అంబుజాక్ష నమో, రావమ్మా మహాలక్ష్మి, విష్ణుడొక్కడే విశ్వాత్మకుడు వంటి అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు. గాత్రసహకారం అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులు సాందీప్, చైత్ర, సాయి రన్వితా, సహస్ర, అభిరామ్ కీబోర్డ్ రాజేశ్వరరావు, తబలా బి. వి. రమణ మూర్తి, డ్రమ్స్ అరుణ్ వాద్యసహకారం అందించారు. శోభారాజును ఆలయ ప్రముఖులు సన్మానించారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఘట్‌కేసర్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న ఏఎస్‌డబ్ల్యూవో పాండు, మాజీ వైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 22: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి పాండు సూచించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాలయం ఆవరణలో ఎస్సీ స్టూడెంట్స్ హాస్టల్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎస్సీహాస్టల్ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడలను ఆదివారం ఆయన ప్రారంభించారు. కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, తదితర క్రీడల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులుగౌడ్, ఎస్సీ స్టూడెంట్స్ హాస్టల్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కుమార్, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి.. ప్రాణదాతలవ్వండి

జగద్గిరిగుట్ట : తోటివారి ప్రాణాలు నిలిపేలా రక్తదానం చేయడం అభినందనీయమని పలువురు అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ లో ఆదివారం ఆయుష్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచిస్తూ అవగాహన కల్పించారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలతో పాటు హెల్మెట్లు అందజేశారు.

సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

బాలానగర్, ఫిబ్రవరి 23 : విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని బాలానగర్ మండల విద్యాశాఖ అధికారి హరిచంద్ర పేర్కొన్నారు. ఆదివారం బాలానగర్‌లోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఆప్సా పరివాహన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాల్యం నుంచే సైన్స్ పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు సైన్స్ విభాగంలో పట్టుదలతో ముందుకు సాగి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఅరుణ్ జ్యోతి,ఆప్సాబృందంసభ్యులు,అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

గాయత్రి బ్రాహ్మణ అసోసియేషన్ పరిచయ వేదిక

మాదాపూర్ : మియాపూర్‌లో గాయత్రి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి సంఘం ప్రతినిధి పి.ఆర్.కె.మూర్తి విచ్చేశారు. కార్యక్రమంలో 800 మంది పాల్గొనగా 25 మందికి వివాహం కుదిరినట్లు తెలిపారు. స్పాట్ రిజిస్ట్రేషన్ 160 వరకు జరిగిందని, హాజరైన వారికి భోజన వసతులు ఏర్పాటు చేశామని చెప్పారు. అనంతరం సంఘం సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సోమయాజులు, పి.ఎస్. శంకర్, రాఘవ, రాంబాబు, మహిళా విభాగం సభ్యులు, రత్నకుమారి, విజయలక్ష్మి, రమాదేవి, కమలమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం

ఉప్పల్, ఫిబ్రవరి 23: పార్కుల అభివృద్ధికి పలువురి దాతలు ముందుకొచ్చి చేయూతనివ్వడం అభినందనీ యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం హబ్సిగూడ వీరరాజారెడ్డి చిల్డ్రన్ పార్క్‌లో మరిన్ని సదుపాయాలు ఆటవస్తులను ఎమ్మెల్యే బండారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన హరీశ్, ఎల్.వి.రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ శంకర్, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బి వి చారి, సోమి రెడ్డి, నాయకులు జై నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బోడుప్పల్, ఫిబ్రవరి 23: బోడుప్పల్‌నగరపాలక సంస్థ పరిధి ఇందిరానగర్ సోమవారం ఉదయం 11:30 నుంచి 12:30 గంటల వరకు శ్రీ సాయి భవానీకాలనీ, సాయిరాంనగర్ కాలనీ, శ్రీనివాస కాలనీ, ఎస్సీ బస్తీ, ఆనంద్‌నగర్ కాలనీ, బొమ్మక్ బ్రదర్స్ కాలనీ, బృందావన్ కాలనీ, ఈస్ట్ హనుమాన్‌నగర్ కాలనీ, వెస్ట్ హనుమాన్ నగర్ కాలనీ, సత్తిరెడ్డి కాలనీ, వెస్ట్ బృందావన్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు

ఉప్పల్: 11 కె.వి హెచ్‌ఎంటీ ఫీడర్ పరిధిలోని హెచ్‌ఎంటీ నగర్ వీధి నెంబర్ 2 నుంచి 12 వరకు, బాపూజీనగర్, సరస్వతి కాలనీ, సాయిదుర్గ కాంప్లెక్స్, హైకోర్టు కాలనీలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు,అదేవిధంగా కల్యాణిపురి ఫీడర్ పరిధిలోని జాహిద్‌నగర్, బ్యాంక్ కాలనీ, ఇంద్రానగర్, అంబేద్కర్ నగర్, సాయిరాంకాలనీ , ఈస్ట్ అండ్ నార్త్ కళ్యాణ్ పూరి, బాలాజీ ఎంక్లేవ్, రాఘవేంద్ర కాలనీ, టీచర్స్ కాలనీ, అజ్మత్ నగర్ కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒకటి నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ ఏఈ నిఖిల్ తెలిపారు.

కాప్రా: మౌలాలి సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ కృష్ణానగర్ హెచ్‌సీఎల్ ఫీడర్ పరిధిలోని కృష్ణానగర్ రోడ్డు నంబర్ 1, 2 , బక్షిగూడ పార్ట్, మంగాపురం ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు, 33/11కేవీ మల్లాపూర్ సబ్‌స్టేషన్ ఫీడర్ పరిధిలోని కృష్ణానగర్ రోడ్డు నంబర్స్ 3,4,5,6, 7,8,9,10, మోడీ అపార్ట్‌మెంట్స్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటలవరకు, 11కేవీ వెంకటేశ్వరనగర్ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, హెచ్‌బికాలనీ ఫేజ్ -2, ఎంఐజీ, ఎల్ఐజీ, ఈడబ్లుఎస్, ఎల్ఐజీ, ఇందిరానగర్, లక్ష్మీనగర్, రాఘవేంద్రనగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.

సంత్ నిరంకారి బాబా జయంతి

మేడ్చల్, ఫిబ్రవరి 23: సంత్ నిరంకారి బాబా జయంతిని మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శిష్యులు స్వచ్ఛ సేవ సందర్భంగా మేడ్చల్ పెద్ద చెరువు అలుగు వద్ద శ్రమదానం చేసి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ 6వ డివిజన్ మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్, నిరంకారి బాబా గ్రూప్ ప్రతినిధులు ఓంకార్, పవన్, మనీశ్ పుష్పత్ శంకర్, శర్మ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ రామారావు నగర్ అభివృద్ధికి కృషి

అల్లాపూర్ : న్యూ రామారావు నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. న్యూరామారావు నగర్ సం క్షేమ సంఘం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో రామ్‌రెడ్డి విజయం సాధించాడు. రామ్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.